ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 18.04.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 2 శాతం అదనపు కరువు భత్యాన్ని పెంచతూ కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది.

2. మహిళా రిజర్వేషన్ బిల్లును సాకుగా చూపి, నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం చూస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు.

3. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పై నిరసనలకు సిద్ధమైన బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు ఈరోజు గృహ నిర్బంధం చేశారు.

4. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చౌకబారు రాజకీయాలతో బీఆర్ఎస్ సభకు వచ్చే దారులను అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.

**UNION CABINET**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు అదనపు కరువు భత్యాన్ని ప్రకటించింది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు అదనంగా 2 శాతం భత్యాన్ని అందజేస్తారు. ఈ పెంపు 2026 జనవరి 1వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏడాదికి సుమారు 6,791.24 కోట్ల రూపాయల అదనపు భారం పడనుంది.

ఈ పెంపు ద్వారా దాదాపు 50 కోట్ల 46 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 68 లక్షల 27 లక్షల మంది పెన్షనర్లకు నేరుగా ప్రయోజనం కలుగుతుంది.

NSD

**REVANTH REDDY:**

మహిళా రిజర్వేషన్ బిల్లును సాకుగా చూపి, నియోజకవర్గాల పునర్విభజన ద్వారా దక్షిణ భారతాన్ని రాజకీయంగా దెబ్బతీయాలని కేంద్రం చూస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ బిల్లు విఫలం కావడం బీజేపీ విధానాల ఓటమి అని, మహిళా సాధికారతపై ప్రధానమంత్రికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒకవేళ ఆ బిల్లులో నిజాయితీ ఉంటే అందరి మద్దతు లభించేదని, ఉత్తర-దక్షిణ భారత దేశాల మధ్య ప్రాంతీయ విభేదాలు సృష్టించే వ్యూహాలను మానుకోవాలని రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కోరారు.

DESK

**ARRIVE ALIVE:**

ప్రమాదం జరిగిన తొలి గంటలో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి 25 వేల రూపాయల ప్రోత్సాహకంతో రహవీర్ అవార్డు అందిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన 'అరైవ్–అలైవ్' కార్యక్రమంలో మంత్రి శ్రీహరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

బైట్ ... పొన్నం ప్రభాకర్

పిటిసి, మహబూబ్ నగర్

**MULUGU COLLECTOR:**

తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ నిర్వహించిన రక్తదాన శిబిరానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్ని శాఖలకు

చెందిన ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సంస్థ నిర్వహించిన రక్తదాన శిబిరంలో 200 మందికి పైగా రిజిస్టర్ చేసుకుని రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంపత్ రావు, మహేందర్ జీ లు కూడా పాల్గొన్నారు.

**PTC, MLG**

**DAMODARA:**

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆందోల్ నియోజకవర్గ పర్యటనలో బాగంగా చౌటకూర్ మండలం శివంపేట్ లోని జోగిపేట పాలిటెక్నిక్ కళాశాలలో 43 లక్షల రూపాయల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన మెకానికల్ వర్క్ షాప్ షెడ్, పాలిటెక్నిక్ కాలేజీలో డిఎంఎఫ్.టి, తోషిబా కంపెనీ నిధులతో 4 ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు, కంప్యూటర్ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 2 కోట్ల 35 లక్షల 75 వేల రూపాయల సీఎస్ఆర్ నిధులతో జోగిపేట పాలిటెక్నిక్ కాలేజీలో పలు అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్ నిర్మాణానికి, ఇతర విభాగాల వర్క్ షెడ్ ల నిర్మాణానికి కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

**PTC, SR**

**TPCC:**

పోచంపల్లిలో ఈరోజు జరిగిన భూదాన్ ఉద్యమ 75వ వార్షికోత్సవ వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూదాన్ ఉద్యమంలో తొలి దాత అయిన వేదిరె రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

**PTC, GADWAL**

**ERRABELLI:**

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకుల బృందం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎరబెల్లి తీవ్ర విమర్శలు చేశారు. జగిత్యాలలో చంద్రశేఖరరావు నిర్వహిస్తున్న బహిరంగ సభ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు సందర్శనను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భారీ ప్రాజెక్టు మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేస్తోందని, దెబ్బతిన్న పిల్లర్లను తమ సొంత ఖర్చుతో బాగు చేస్తామని నిర్మాణ సంస్థ ముందుకు వచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. నదిలోని నీటిని ప్రభుత్వమే ఖాళీ చేయించి, అక్రమ ఇసుక తవ్వకాలకు సహకరిస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి అని, అది రాష్ట్ర రూపురేఖలను మార్చివేసిందని సమర్థించారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ మోసపూరిత రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, వారు ఎప్పటికీ బీఆర్ఎస్ పక్షాన ఉంటారని దయాకర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

డెస్క్

**KTR:**

జగిత్యాలలో సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని కేసీఆర్ నాయకత్వాన్ని, పార్టీ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించే "చైత్ర యాత్ర"కు నాందిగా ఆయన అభివర్ణించారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే మేడిగడ్డ పర్యటనను ఖరారు చేశారని, సభకు వచ్చే దారులను అడ్డుకుంటూ చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేరని హామీలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి ఈ సభను విజయవంతం చేస్తుందని, పాలనాపరమైన అడ్డంకులు సృష్టించినా ప్రజల మద్దతు తమకే ఉంటుందని స్పష్టం చేశారు.

సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం వల్ల ఉత్తర తెలంగాణలో పార్టీకి బలం పెరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీష్ రావు ఈ సందర్భంగా తెలియజేశారు.

**PTC, JGL**

**RAMACHANDER RAO:**

మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పై ఎన్డీయే ఇచ్చిన పిలుపులో భాగంగా నిరసనలకు సిద్ధమైన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు తార్నాకలోని ఆయన నివాసంలో గృహనిర్బంధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం ముట్టడి చేయడానికి బీజేపీ వ్యూహం పన్నిన నేపధ్యంలో భారీగా భద్రతను మోహరించారు. తన నిర్బంధంపై రామచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ... మహిళా సాధికారతను కాంగ్రెస్ వంచిస్తోందని, నారీ శక్తి కి జరుగుతున్న అన్యాయంపై బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

డెస్క్

**MALLESH GOUD:**

మెదక్ లోని రాందాస్ చౌరస్తాలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ... 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండి కూటమి వ్యతిరేకించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

**PTC, MDK**

**WOMEN’S RESERVATION BILL:**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండలో ఈరోజు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కూటమి వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ప్రతిపక్షాలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడాన్ని తప్పుబట్టారు.

**PTC, YB**

**SC ACTION PLAN:**

జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద పాడి పశువుల పథకం నమోదు గడువును ఈనెల 23వ తేదీ వరకు పొడిగించినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడి నుసిత ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత పాడి పశువుల యూనిట్ల కోసం తుది గడువు లోపు పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.

**PTC, ADWAL**

**PROCUREMENT CENTRES:**

ప్రభుత్వం రూపొందించిన విధి విధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు రశీదు ఇవ్వాలని, అనంతరం రైతు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు.

**PTC, NLG**

**IPL:**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ప్రస్తుతం బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో రాయల్ ఛాలెంజర్స్ జట్టు 8 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది.

కాగా, మరో మ్యాచ్ ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

DESK

**MULUGU COLLECTOR :** Mulugu District Collector Diwakara TS attended a mega blood donation camp organized by the Telangana Gazetted Employees and Red Cross Society. Additional Collectors Sampath Rao and Mahender .G actively participated by donating blood alongside various department employees. While presenting certificates to donors, the Collector noted that over 200 participants registered. He also highlighted that the Governor previously commended the employees' association for their dedicated blood donation efforts last year.PTC/Mulugu 8

**SC ACTION PLAN :** SC Corporation ED Nusitha announced that the deadline for registering for the dairy cattle scheme under the SC Action Plan in Jogulamba Gadwal district has been extended to the 23rd of this month. Eligible unemployed SC youth should register on the official portal and submit two sets of required document photocopies at their respective Mandal centers. This extension offers a final opportunity for beneficiaries to apply for these dairy units. PTC/ Gadwal 6

**DAMODAR RAJA NARASIMHA :** Telangana Health Minister Damodar Raja Narasimha emphasized the state government's commitment to education and healthcare during his visit to Jogipet Polytechnic College in the Andole constituency today. He inaugurated a mechanical workshop shed built with 43 lakh rupees from Newland Foundation CSR funds, along with high-mast LED street lights and a computer lab funded by DMFT and Toshiba. The Minister noted that 2.35 crore rupees in CSR funds have been utilized for the college's development to transform Jogipet into an educational hub. Interacting with students, he pledged further support for a girls' hostel and additional workshop sheds. District Collector Pravinya, Additional Collector Pandu, and representatives from the Newland Foundation joined local leaders and faculty for the event.PTC/Sangareddy 11

**MALLESH GOUD :** BJP District President Valdas Radha Mallesh Goud led a protest at Ramdas Chowrasta in Medak, burning effigies of Rahul Gandhi, Mallikarjun Kharge, and Revanth Reddy. He condemned the INDIA alliance for opposing the 33% Women’s Reservation Bill, labeling it a conspiracy against women's progress. Affirming the BJP's commitment to gender equality, he vowed that the party would ensure the bill's passage. Several district leaders and party wings participated in the demonstration.PTC/Medak 7

**WOMEN'S RESERVATION BILL :** BJP district president Utkuri Ashok Goud led a road block in Valigonda, Yadadri Bhuvanagiri district today, protesting against the Congress alliance's opposition to the Women's Reservation Bill. He criticized local MP Chamala Kiran Kumar Reddy and the opposition for voting against the bill, claiming they denied women increased representation in legislative bodies. He emphasized that the Central Government introduced the bill to empower women, securing support from NDA partners. The protesters argued that by opposing the legislation, the Congress alliance hindered gender justice and failed to recognize the significant role of women in governance. PTC/ Yadadri Bhuvanagiri 9

**TPCC:** TPCC President and MLC Mahesh Kumar Goud, alongside Council Chairman Gutha Sukhender Reddy, participated in the 75th Anniversary of the Bhoodan Movement in Pochampally today. They unveiled a bronze statue of Vedire Ramachandra Reddy, the movement's first donor. Goud praised the campaign as a historic chapter for social justice and rural empowerment, noting his own family's legacy of donating 50 acres in the past and 11 acres recently for public infrastructure. He highlighted Pochampally's significance as the birthplace of this non-violent revolution and urged future generations to uphold the spirit of equality and land reforms pioneered by Acharya Vinoba Bhave. PTC/ Gadwal 9

**PROCUREMENT CENTERS**: State Agriculture and Farmer Welfare Commission Chairman N. Kodanda Reddy inspected grain procurement centers in Nalgonda, emphasizing that collections must strictly follow government guidelines. He warned officials that farmers should not be forced to visit rice mills, as managing grain transport post-purchase is the administration's responsibility. Reddy mandated immediate receipt issuance and direct bank transfers, prohibiting millers from harassing farmers over moisture or wastage. He also capped hamali charges at 45 rupees per quintal. While farmers reported significant losses due to millers' arbitrary deductions, the Chairman assured them of the government's pro-farmer stance and promised strict action against procurement irregularities.PTC/NLG 11



**ERRABELLI DAYAKAR RAO** : Former Minister Errabelli Dayakar Rao, along with a delegation of BRS leaders, visited the Medigadda Barrage and accused Chief

Minister Revanth Reddy of using the project visit to distract the public from KCR's Jagitial meeting. He criticized the Congress government for neglecting the project's vast infrastructure and failing to address repairs despite the construction agency offering to fix damaged pillars at their own expense. Rao alleged that the government intentionally drained water to facilitate illegal sand mining. Defending the Kaleshwaram project as a lifeline that transformed Telangana, he expressed confidence that the public recognizes these diversion politics and remains loyal to BRS. PTC/Bhupalapally 10

**ARRIVE ALIVE :** As part of the Arrive Alive road safety campaign in Mahabubnagar, Ministers Ponnam Prabhakar and Vakiti Srihari inaugurated a Children's Traffic Awareness Park at Panchavati Vidyalaya. The event featured a bike rally to promote helmet use, health camps, and CPR demonstrations. Minister Ponnam Prabhakar highlighted the tragic rise in road fatalities and urged public cooperation to make Telangana accident-free. He announced the Rahaveer Award, offering 25,000 rupees to those who save accident victims during the golden hour. Emphasizing education, he encouraged students to follow traffic rules and proposed integrating road safety pledges into the upcoming academic year to foster responsible driving habits. PTC/MBNR 10

**UNION CABINET** : The Union Cabinet chaired by the Prime Minister Narendra Modi has approved to release an additional installment of Dearness Allowance (DA) to Central Government employees and Dearness Relief (DR) to pensioners w.e.f. 01.01.2026 representing an increase of 2% over the existing rate of 58% of the Basic Pay/Pension, to compensate against price rise. The combined impact on the exchequer on account of increase in both Dearness Allowance and Dearness Relief would be Rs.6791.24 crore per annum. This will benefit about 50.46 lakh Central Government employees and 68.27 lakh pensioners. This increase is in accordance with the accepted formula, which is based on the recommendations of the 7th Central Pay Commission. NSD 10



**REVANTH REDDY:** Telangana CM Revanth Reddy criticized the Central Government in Delhi, accusing it of using the Women's Reservation Bill as a facade to introduce a delimitation process that unfairly targets South India. He characterized the bill's failure as a defeat for BJP's policies, claiming Prime Minister Modi lacks genuine sincerity toward women's empowerment. Reddy argued that if the bill were honest, it would have received universal support. He

urged the Prime Minister to abandon strategies that create regional divides between North and South India, asserting that the Congress party remains the true champion of women's welfare despite the misinformation being spread by the opposition. DESK 9

**KTR:** BRS Working President K.T. Rama Rao visited Jagitial to review arrangements for a massive public meeting marking the entry of senior leader Jeevan Reddy into the party. He characterized the event as the start of a "Chaitra Yatra" to restore KCR's leadership and the party's former glory. KTR accused Chief Minister Revanth Reddy of playing petty politics by scheduling a simultaneous visit to Medigadda and allegedly obstructing roads to hinder the gathering. He emphasized that the state is witnessing a political realignment, asserting that public frustration with the current government's unfulfilled promises will ensure the meeting's success despite administrative hurdles. PTC/Jagityal 9

**RAMACHANDER RAO:** Police placed Telangana BJP President Ramachander Rao under house arrest at his Tarnaka residence following the NDA's nationwide call for protests against the Congress party's opposition to the Women's Reservation Bill. As the state BJP planned a demonstration at CM Revanth Reddy's house, authorities deployed heavy security to prevent leaders from mobilizing. Ramachander Rao expressed strong indignation over his detention, condemning the Congress for betraying women's empowerment. He warned that the party would be held accountable for its stance, asserting that the BJP will continue to fight against the Congress party's perceived injustice toward "Nari Shakti" across the state. DESK 10



**AMENDMENT BILL** : Prime Minister Narendra Modi will address the nation at 8.30 tonight. The address comes a day after the Constitution Amendment Bill linked to the Women's Reservation failed to get a two-thirds majority for its passage in the Lok Sabha after Opposition parties did not back it. The proposed legislation, tied to the implementation of women's reservation through delimitation, but fell short after a long debate. NSD 6

**IPL 2026** : Cricket fans are in for a double-header treat today in the IPL 2026 season, featuring a high-stakes clash between Sunrisers Hyderabad and Chennai Super Kings at the Uppal Stadium. SRH appears formidable at home, led by the explosive form of Travis Head and Abhishek Sharma, whose aggressive starts have intimidated opponents. In contrast, five-time champions CSK have struggled for

consistency, with Captain Ruturaj Gaikwad striving to stabilize the team. However, MS Dhoni's likely participation provides a significant morale boost for Chennai. On a batting-friendly Hyderabad pitch, the match promises high scores as CSK aims to regain form while SRH looks to maintain its dominance. DESK 9

**HEADLINES**

1. Union Cabinet Approves 2% DA Hike for Central Government Employees and Pensioners.
2. CM Revanth Reddy Slams Centre, Claims Women's Bill Is a Facade for Unfair Delimitation.
3. Telangana BJP Chief Ramachander Rao Placed Under House Arrest Amid Women's Bill Protests.
4. KTR Accuses CM Revanth Reddy of Petty Politics and Sabotaging BRS Public Gathering.

**ORDER:**

UNION CABINET – REVANTH REDDY – TPCC- PROCUREMENT CENTRES – DAMODAR RAJA NARASIMHA – IPL 2026

**BREAK**

RAMACHANDER RAO – KTR – AMENDMENT BILL – ARRIVE ALIVE – ERRABELLI DAYAKAR RAO – SC ACTION PLAN- MULUGU COLLECTOR- MALLESH GOUD- WOMENS RESERVATION BILL – OTHER ITEMS IF ANY ……….